# విలువల్లేని నాయకులతో అభివృద్ధి జరుగదు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

- నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేశా
- బీఆర్‌ఎస్‌ది దేశం మెచ్చిన మ్యానిఫెస్టో
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, అక్టోబర్ 19: విజన్, స్థిరత్వం, విలువల్లేని నాయకులతో అభివృద్ధి జరుగదని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంపై పట్టణంలోని సిటిజన్ క్లబ్‌లో గురువారం బీఆర్‌ఎస్ క్లస్టర్ బాధ్యులు, ముఖ్య నాయకులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకున్న నాయకులే మళ్లీ తనపై పోటీ చేస్తున్నారని విమర్శించారు. ఇద్దరు కాంట్రాక్టర్లు ఎన్నికలు రాగానే ఒక్కటై కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నర్సంపేట నియోజకవర్గాన్ని తాను ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో సమగ్రంగా అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులు కొన్ని పూర్తయ్యాయని, మరికొన్ని కొనసాగుతున్నాయని వివరించారు. తాను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిస్తేనే అన్ని పనులను సంపూర్ణంగా పూర్తి చేసే అవకాశం ఉంటుందన్నారు. నర్సంపేట డివిజన్‌ను రెట్టింపు స్థాయిలో అభివృద్ధి చేసేందుకు వీలవుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన తమకే ప్రజలను ఓటు అడిగే హక్కు ఉందన్నారు. దేశం మెచ్చే అద్భుతమైన మ్యానిఫెస్టో బీఆర్‌ఎస్ పార్టీదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. ఇప్పటి వరకు నర్సంపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని కూడా ప్రజలకు తెలియజేయాలని కోరారు. పట్టణంలో విద్య, వైద్యం, జిల్లా దవాఖాన, తెలంగాణ డయాగ్నొస్టిక్స్ హబ్, మెడికల్ కళాశాల, కుల సంఘాలకు భవనాలు, ఆధునిక మార్కెట్ భవనాలు, ఆడిటోరియం, హెల్త్ సబ్ సెంటర్లు, 12 కిలో మీటర్ల డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, జంక్షన్ల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేసినట్లు వివరించారు. ప్రజలు మళ్లీ తనను ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీ కిషన్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, రైతుబంధు సమితి రాష్ట్ర డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, నల్ల మనోహర్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి, మునిగాల వెంకట్‌రెడ్డి, గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, ఎంవీ రామారావు, కొంకీస జ్ఞానసాగర్‌గౌడ్, దార్త రమాదేవి పాల్గొన్నారు.



తిమ్మంపేటలో మాట్లాడుతున్న రాజ్‌కుమార్

## ‘పెద్దిని భారీ మెజార్టీతో గెలిపించాలి’

దుగ్గొండి, అక్టోబర్ 19: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు యూత్ నాయకులు సైనికుల్లా పని చేయాలని బీఆర్‌ఎస్ నర్సంపేట డివిజన్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ పిలుపునిచ్చారు. తిమ్మంపేటలో గురువారం ఆ పార్టీ యూత్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ 60 ఏళ్లలో కాంగ్రెస్ పార్టీ చేయలేని అభివృద్ధిని కేవలం ఐదేళ్లలోనే నర్సంపేట డివిజన్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే పెద్దికే దక్కిందన్నారు. నర్సంపేటను ప్రగతి పథంలో నడిపిస్తున్న సుదర్శన్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో రాజకీయాలకతీతంగా భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని సూచించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు దోనపాటి జనార్దన్‌రెడ్డి, సర్పంచ్ మోడెం విద్యాసాగర్‌గౌడ్, సీనియర్ నాయకులు బీరం ప్రభాకర్‌రెడ్డి, స్వామిరెడ్డి, శంకర్, రాజు, కిరణ్, రవికుమార్, శ్రీనివాస్, నాగరాజు, రమేశ్, సందీప్, భాస్కర్, రాజు, నాయకులు పాల్గొన్నారు.



హోమంలో పాల్గొన్న పెద్ది స్వప్న, కౌన్సిలర్ పద్మాప్రసాద్

## అమ్మవారి సన్నిధిలో చండీహోమం

నర్సంపేట/నర్సంపేటరూరల్, అక్టోబర్ 19: దేవీ నవరాత్రోత్సవాల్లో భాగంగా పట్టణంలోని 10వ వార్డులో ఉన్న పోచమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు గురువారం విశేష పూజలు అందించారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో చండీహోమం నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, కౌన్సిలర్ నాగిశెట్టి పద్మా ప్రసాద్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. తర్వాత అన్నదానం చేశారు. అలాగే, నర్సంపేటలోని వాసవీ కల్యాణ మండపంలో భక్తులు హోమం నిర్వహించారు. ఐదో రోజు దుర్గామాత లలితా త్రిపురసుందరీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. నర్సంపేట మండలంలోని ముగ్దుంపురం, ఇటుకాలపల్లి, మాదన్నపేట, లక్నేపల్లి, ముత్తోజిపేట, భాంజీపేట, రాజుపేటలో దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు మహా చండీహోమం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

### మృతుడి కుటుంబానికి పెద్ది పరామర్శ

నర్సంపేటరూరల్, అక్టోబర్ 19: ఇటుకాలపల్లికి చెందిన విద్యార్థి తాళ్లపల్లి శరత్(15) ప్రమాదవశాత్తు మృతి చెందాడు. విషయం తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాలుడి తల్లి దండ్రులు తాళ్లపల్లి అశోక్–మమతకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ మండల రవీందర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భూక్యా వీరన్న, ఉపసర్పంచ్ జమాండ్ల చంద్రమౌళి, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, నాయకులు బొడిగె వినయ్, లక్ష్మీనారాయణ, రమేశ్, రాజు, రవి పాల్గొన్నారు.

### బాల్యవివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

నర్సంపేట, అక్టోబర్ 19: బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని విశ్వబ్రాహ్మణ పూజార్ల సంఘం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యుడు కారంపూడి కృష్ణమాచార్యులు అన్నారు. పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్‌లో గురువారం సంస్థ కో ఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సదస్సులో ఆయన మాట్లాడారు. బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు మతపెద్దలు బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బత్తుల కరుణ, బెజ్జంకి ప్రభాకర్, బెజ్జంకి బ్రహ్మాచారి, నవమన్ అబ్దుల్లా, అజిజుద్దీన్ పాల్గొన్నారు.

## నెక్కొండలో బీఆర్‌ఎస్‌కే బంపర్ మెజార్టీ

**పీఏసీఎస్ చైర్మన్ మారం రాము**



మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ మారం రాము

నెక్కొండ, అక్టోబర్ 19: నెక్కొండ మండలంలో బీఆర్‌ఎస్సే బంపర్ మెజార్టీ సాధిస్తుందని ఆ పార్టీ నెక్కొండ పట్టణ ఇన్‌చార్జి, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ మారం రాము అన్నారు. మండలకేంద్రంలోని వాసవీ కల్యాణ మండపంలో మంగళవారం పార్టీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, నియోజకవర్గంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చేసిన అభివృద్ధిపై ప్రజల్లో విస్తృత చర్చ పెట్టాలన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే మరోసారి బీఆర్‌ఎస్‌కే పట్టం కట్టాలని ప్రజలకు నొక్కి చెప్పాలని కార్యకర్తలను కోరారు. అందరూ సమన్వయంతో పని చేసి నెక్కొండ మండలం నుంచి బీఆర్‌ఎస్‌కు అత్యధిక మెజార్టీని అందించాలని కోరారు. ఈ మేరకు బూత్ స్థాయి నుంచి పార్టీ శ్రేణులు దృష్టి సారించాలని సూచించారు. సమావేశంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు సంగని సూరయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సూరం రాజిరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ అబ్దుల్‌నబీ, మండల అధికార ప్రతినిధి కొమ్ము రమేశ్‌యాదవ్, సీనియర్ నాయకులు చల్లా చెన్నకేశవరెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొణిజేటి భిక్షపతి, ఉప సర్పంచ్ దేవనబోయిన వీరభద్రయ్య పాల్గొన్నారు.

## ‘అభివృద్ధి ప్రదాత పెద్దికే పట్టం కట్టాలి’



మాట్లాడుతున్న ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి

ఖానాపురం, అక్టోబర్ 19: నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికే మళ్లీ పట్టం కట్టాలని ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన మండలంలోని బుధరావుపేట, వేపచెట్టుతండా, భద్రుతండాలో బీఆర్‌ఎస్ క్లస్టర్ ఇన్‌చార్జీలతో బూత్ లెవల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాకాలకు గోదావరి జలాలు తీసుకొచ్చిన ఘనత పెద్దికే దక్కిందన్నారు. మరోసారి ఆయనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంగళవారిపేటకు గోదావరి జలాలు తీసుకొస్తారని, పంట కాల్వలకు మరమ్మతు పనులు పూర్తి చేస్తారన్నారు. వాటితోపాటు మిగిలి ఉన్న అభివృద్ధి పనులు పూర్తవుతాయన్నారు. అభివృద్ధి చేసే నాయకులకే పట్టం కట్టాలని కోరారు. నెలరోజులపాటు కార్యకర్తలు రాత్రింబవళ్లు కష్టపడి పని చేసి పెద్దిని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎంపీపీ ప్రకాశ్‌రావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనర్సయ్య, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కుంచారపు వెంకట్‌రెడ్డి, బాలు, సదర్‌లాల్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

నర్సంపేట, అక్టోబర్ 19: నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మొగిలిని ముదిరాజ్ ఎంప్లాయీస్, ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మెపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ మాట్లాడుతూ ఉద్యమకారుడు మొగిలికి మార్కెట్ చైర్మన్ పదవి దక్కడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు సింగారపు రాజు, పులి సదానందం, ముత్యం రాజు, కొమ్ము ప్రభాకర్, బుసాని స్వామి, పిట్టల కుమార్, పెండ్యాల యాదగిరి పాల్గొన్నారు.




మార్కెట్ కమిటీ చైర్మన్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు



బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్న దివ్యాంగులు

## బీఆర్‌ఎస్‌కే దివ్యాంగుల సంపూర్ణ మద్దతు

**ఎన్పీఆర్డీ ఇండియా మండలాధ్యక్షుడు చింతా కుమారస్వామి**

దుగ్గొండి, అక్టోబర్ 19: దివ్యాంగులను అన్ని విధాలా ఆదుకుంటున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికే తాము సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఎన్పీఆర్డీ ఇండియా మండలాధ్యక్షుడు చింతా కుమారస్వామి స్పష్టం చేశారు. ముద్దనూరులో కుమారస్వామి ఆధ్వర్యంలో గురువారం దివ్యాంగులు కారుగుర్తుకే ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేసి, మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేనివిధంగా సీఎం కేసీఆర్ తెలంగాణలోని దివ్యాంగులకు పింఛన్ అందిస్తున్నారని కొనియాడారు. అనంతరం సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎన్పీఆర్డీ ఇండియా సభ్యులు దుడ్డె జీవన్, కందికొండ రాజ్‌కుమార్, ఎండీ బాబు, తోకల సంపత్, ఆర్ సరిత, జనగాం నాగమణి, బండి కుమారస్వామి పాల్గొన్నారు.



మానిటర్‌ను ప్రారంభిస్తున్న వరంగల్ డీసీపీ మురళీధర్

## ‘సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి’

చెన్నారావుపేట, అక్టోబర్ 19: ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వరంగల్ డీసీపీ మురళీధర్ సూచించారు. పదహారుచింతల్ తండాలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. నేర నియంత్రణ, నిందితులను పట్టుకోవడంలో సీసీ కెమెరాలు ప్రధానభూమిక పోషిస్తాయన్నారు. సాంకేతికత అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో సీసీ కెమెరాలతో నిందితులను సులువుగా పట్టుకోవచ్చన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ డాక్టర్ రవీందర్‌రెడ్డి, నెక్కొండ సీఐ హథీరాం, ఎస్సై తోట మహేందర్, ఎంపీవో శ్రీధర్‌రాజు, దాతలు బానోత్ లక్ష్మణ్, బోడ నర్సింహ, యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు బానోత్ గణేశ్, కార్యదర్శి రాజ్‌కుమార్ పాల్గొన్నారు.